# గౌడ కులస్తులను అన్ని విధాలా ఆదుకుంటాం



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి తమ మద్దతు ప్రకటిస్తున్న గౌడ కులస్తులు

- సంక్షేమ పథకాలు అందించిన బీఆర్ఎస్‌కు అండగా నిలవాలి
- గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- 'బీఆర్ఎస్ పార్టీకే మా మద్దతు' అంటూ ప్రకటించిన జడ్చర్ల గౌడ సంఘం

జడ్చర్లటౌన్, నవంబర్ 23 : తెలంగాణ ప్రభుత్వం వచ్చాకే సీఎం కేసీఆర్ గౌడ కులస్తులకు ప్రాధాన్యత ఇచ్చి అన్ని విధాల అండగా నిలిచారని జడ్చర్ల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని గౌడ ఫంక్షన్‌హాల్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో గురువారం గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వాలు గౌడ కులస్థుల పట్ల పూర్తిగా నిర్లక్షం చేశాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే అన్ని వర్గాల ప్రజలతోపాటు గౌడ కులస్థులకు అన్ని రకాల సంక్షేమ పథకాలను అందాయని చెప్పారు. సీఎం కేసీఆర్ గౌడ కులస్థులకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చారన్నారు. కల్లు గీత కార్మి కుల బీమా కల్పించారని చెప్పారు. నీరా సెంటర్లను ఏర్పాటు చేసి గీతకార్మికులకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చారన్నారు. మరొసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గౌడ కులస్తులకు మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని చెప్పారు. గౌడ కులస్థులందరూ సీఎం కేసీఆర్‌కు అండగా నిలవాలిచి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ సందర్భంగా జడ్చర్ల బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని, గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ కులస్థులందరూ బీఆర్ఎస్ పార్టీకే మద్దతు ప్రకటించి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉమాశంకర్‌గౌడ్, నందకిశోర్, చైతన్య, గౌడ సంఘం నాయకులు ఎడ్ల శ్రీనివాస్‌గౌడ్, కృష్ణయ్యగౌడ్, చిన్న వెంకటేశ్‌గౌడ్, జీవన్‌గౌడ్, మహాత్మాగౌడ్, రవిగౌడ్, అడ్వకేట్ శ్రీనివాస్‌గౌడ్, ప్రభాకర్‌గౌడ్, నరేందర్‌గౌడ్, రామకృష్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బాలానగర్ : కేతిరెడ్డిపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు



రాజాపూర్ : తిర్మలాపూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు



మిడ్జిల్ : వేములలో ప్రచారం చేస్తున్న నాయకులు

# అన్ని వర్గాలకూ సంక్షేమ ఫలాలు

- ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న ప్రచారం

బాలానగర్, నవంబర్ 23 : బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు, సింగిల్‌విండో డైరెక్టర్ నాగిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కేతిరెడ్డిపల్లిలో సర్పంచ్ రాంరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రవికుమార్ ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు నర్సింహులు యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

**రాజాపూర్‌లో..**

రాజాపూర్, నవంబర్ 23 : ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని గెలిపించాలని మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మద్దతుగా గురువారం ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

**మిడ్జిల్‌లో..**

మిడ్జిల్, నవంబర్ 23 : అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ విజయమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాండు అన్నారు. శుక్రవారం వేముల, వాడ్యాల్, కొత్తపల్లి, బోయిన్‌పల్లి, రాణిపేట గ్రామాల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గెలుపు కోసం అన్ని గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి పథకాలు కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని లక్ష్మారెడ్డి కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు నారాయణరెడ్డి, నిరంజన్, బద్రయ్య, వీరారెడ్డి, ఆంజనేయులు, భీమ్‌రాజు, రాజు, జంగయ్య పాల్గొన్నారు.



మహ్మదాబాద్ : గాధిర్యాల్‌లో ప్రచారం చేస్తున్న సభ్యులు

## మహేశ్‌రెడ్డిని ఆశీర్వదించండి

మహ్మదాబాద్, నవంబర్ 23 : పరిగిలో తమ సోదరుడు మహేశ్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని గురువారం గాధిర్యాల్‌లో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సోదరి అర్చన, సమీప బంధువులు ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పరిగి అభివృద్ధి కేవలం కొప్పుల మహేశ్‌రెడ్డితోనే సాధ్యమవుతుందన్నారు. ఈ ఎన్నికల్లో మహేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్‌రాంరెడ్డి, చిన్నహన్మయ్య, అణుశ్రీ, గిధర్‌రెడ్డి, రజితారెడ్డి పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తనయుడు స్వరణ్‌రెడ్డి



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఓటు వేయాలని మహిళను కరుతున్న స్వరణ్‌రెడ్డి

జడ్చర్లటౌన్, నవంబర్ 23 : పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న బీఆర్ఎస్ పార్టీని మరొసారి గెలిపిస్తే పేద ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కుమారుడు స్వరణ్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తరపున ఆయన కుమారుడు స్వరణ్‌రెడ్డి గురువారం జడ్చర్లలో విస్తృతంగా ప్రచారం చేశారు. మొదటగా మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో ఇంటింటి ప్రచారం చేశారు. అలాగే చిరువ్యాపారులు, ఆటో డ్రైవర్లతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కుమారుడు స్వరణ్‌రెడ్డి కలిసి ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను గురించి వివరించి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. నల్లకుంట మినీట్యాంక్‌బండ్ పరిసర ప్రాంత ప్రజలను కలిసి మాట్లాడారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చొరవతో అద్భుతంగా నిర్మాణమైన మినీట్యాంక్‌బండ్‌ను గురించి ప్రజలకు తెలిపారు. అదేవిధంగా జడ్చర్ల ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుంచి హౌసింగ్ బోర్డుకాలనీ వరకు రహదారి పొడవునా వ్యాపారులతో మాట్లాడి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ, కాంగ్రెస్ మాటలు నమ్మొద్దు



బీఆర్ఎస్‌లో చేరిన తండావాసులు

బాలానగర్, నవంబర్ 23 : ప్రజల నుంచి బీఆర్ఎస్‌కు వస్తున్న ఆదరణను చూసి ప్రతిపక్ష పార్టీలు ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని, ఎన్నికల సమయంలో వారు చెప్పే మాటలను ప్రజలు నమ్మి మోస పోవద్దని టీజీసీసీ చైర్మన్ వాల్యానాయక్ అన్నారు. మండలంలోని పెద్దాయపల్లి చౌరస్తాలో రాజాపూర్ మండలం ఎంపీటీసీ అభిమన్యురెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పెద్దాబాయితండాకు చెందిన పలువురు నాయకులు టీజీసీసీ చైర్మన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలో సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకటాచారి, గిరిజన రాష్ట్ర నాయకుడు లక్ష్మణ్‌నాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, బాలూనాయక్, సర్పంచులు తిరుపతి, గోపినాయక్, రమేశ్‌నాయక్, నాగిరెడ్డి, లింగం పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఊపందుకున్న ప్రచారం



నవాబ్‌పేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవాబ్‌పేట, నవంబర్ 23 : మండలంలోని నవాబ్‌పేట, కూచూర్, కొల్లూరు, చెన్నారెడ్డిపల్లి, ఇప్పటూర్, తీగల్‌పల్లి, దాయపంతులపల్లి తదితర గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి, కారు గుర్తుకు ఓటేసి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో సర్పంచులు గోపాల్‌గౌడ్, లక్ష్మమ్మ, సౌజన్య, యాదయ్య యాదవ్, గౌసియాబేగం, జంగయ్య, లిలతమ్మ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్‌నాయక్, యూత్‌వింగ్ మండలాధ్యక్షుడు మెండె శ్రీను, నాయకులు అబ్దుల్లా, నవనీతరావు, రఘు, ఫాజిల్, చెన్నయ్య, రఘుగౌడ్, భోజయ్యచారి, తిరుపతయ్య, రాజేశ్ పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటు వేయాలి

పాలమూరు, నవంబర్ 23 : మహబూబ్‌నగర్ రూరల్ మండలం కోడూరు, కోటకదిర, మాచన్‌పల్లి, పోతన్‌పల్లి, ఓబులాయపల్లి, రాంచంద్రపూర్, జమిస్తాపూర్, ధర్మాపూర్, అల్లీపూర్, చౌదర్పల్లి, బొక్కలోనిపల్లి గ్రామాల్లో గ్రామ సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ గ్రామాధ్యక్షుల ఆధ్వర్యంలో గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోలోని హామీల గురించి ఇంటింటికి తిరిగి ప్రచారం చేపట్టారు. ఈ ప్రచారంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, మల్లికార్జున్‌రెడ్డి, రాంచంద్రయ్య, యుగందర్‌రెడ్డి, ఆంజనేయులు, మల్లు రమ్య, చంద్రకళ, సత్యమ్మ, ఉపసర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పాలమూరు : కోడూరులో ఈవీఎం నమూనా బ్యాలెట్‌ను చూపుతున్న సర్పంచ్ శ్రీకాంత్‌గౌడ్